## 106. ఏదైనా సంతోషకర వార్త లేదా అయిష్టకరమైన వార్త అందినపుడు ఏమనాలి?

٢١٨- كَانَ ﷺ إِذَا أَتَاهُ الْأَمْرُ يَسُرُّهُ قال: «الْحَمْدُ للهِ الَّذِي بِنِعْمَتِهِ تَتِمُّ الصَّالِحَاتُ»

218. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఏదైనా సంతోషకరమైన వార్త లభిస్తే ఇలా అనేవారు.

**అల్‌హమ్‌దులిల్లాహిల్లదీ బినీమతిహీ తతిమ్ముస్ సాలిహాతి.**

సమస్త స్తోత్రములు అల్లాహ్ కోసమే, ఆయన అనుగ్రహంతోనే మంచి పనులు సంపూర్ణమవుతాయి.

మరియు అయిష్టకరమైనదేదైనా ఎదురుపడితే ఇలా చదివేవారు:

وَإِذَا أَتَاهُ الْأَمْرُ يَكْرَهُهُ قَالَ: «الْحَمْدُ للهِ عَلى كُلِّ حَالٍ».

**అల్ హమ్దు లిల్లాహి అలా కుల్లి హాలిన్.**[1]

అన్ని పరిస్థితులలోనూ అల్లాహ్ కే సమస్త స్తోత్రములు. (హాకిమ్, అల్ జామీ 4-201)

1. ఇబ్నుసిన్ని దీనిని "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్"లో ఉల్లేఖించారు, అల్ హాకిం మరియు సహీహ్ అన్నారు 1/499, అల్బానీ గారు సహీహ్ అల్ జామిఅ 4/201లో సహీహ్ అన్నారు.